రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 354 | హైదరాబాద్ | శనివారం 7 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

### తొలి సమావేశంలోనే షిండే అందుకు అంగీకరించారు : దేవేంద్ర ఫడ్నవీస్



3

### రైతుల ఆందోళన.. ఆ 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్



3

### మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా బీజేపీ నేత కాళిదాస్ కొలాంబ్‌కర్



# డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు..

హోంగార్డుల వేతనాలు పెంపు

తీవ్రవాదుల దాడిలో ఐపీఎస్‌లు మరణిస్తే రూ.2 కోట్లు పరిహారం

ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం

వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయింపు : హోంశాఖ ప్రజాపాలన విజయోత్సవాల్లో ముఖ్యమంత్రి

ఎస్‌డీఆర్‌ఎఫ్ నూతన లోగో ఆవిష్కరణ

ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



డ్రగ్స్ కేసుల్ని వేగంగా విచారించి, నేరస్థులకు శిక్షలు పడేలా ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంవైపు మాదకద్రవ్యాల స్మగ్లర్లు తిరిగి చూడాలన్నా భయపడేలా, కేవలం ఆరు నెలల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయనీ, డ్రగ్స్ రూపంలో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడిక్కడి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ (ఎస్‌డీఆర్‌ఎఫ్) నేతృత్వంలో అత్యవసర సమయంలో స్పందించేందుకు వీలైన నూతన వాహనాలు, విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను ఆయన ప్రారంభించారు. అదే సమయంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ కొత్త లోగోను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% రాష్ట్రంలో గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు,

- మిగతా 2వ పేజీలో

### చేతులు పట్టుకుని.. చలోక్తి విసిరి..




## 8న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సమావేశం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరగనుంది. ఈ విషయాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.



తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను

## 9న ఆవిష్కరించనున్న సీఎం

రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించబోయే తెలంగాణ తల్లి విగ్రహ నమూనా బహిర్గతమైంది. సగటు తెలంగాణ మహిళను దృష్టిలో ఉంచుకుని ఆ విగ్రహాన్ని రూపొందించారు. బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపు రంగు జాకెట్, నుదుట తిలకంతో తెలంగాణ తల్లిని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. విగ్రహం చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులున్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు. ఇప్పటికే సచివాలయ ప్రాంగణానికి తరలించిన ఈ విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు.

## డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుదల

సీఎం చంద్రబాబు

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)



ఏపీలో డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సీఎం చంద్రబాబు అన్నారు. వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ మారాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ జీవితంలో ఒక భాగంగా మారిందని అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని, విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణులుల్లో 30శాతం తెలుగువారే ఉండడం

- మిగతా 2వ పేజీలో

## పదేండ్లలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

క్రమశిక్షణతో ఏడాదిలో గాడిలో పెట్టాం

త్వరలో నూతన ఎనర్జీ పాలసీ

విద్యుత్ విచారణ కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందు పెడతాం

ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకే సమగ్ర కుటుంబ సర్వే : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రుణాలు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో అస్తవ్యస్థంగా మారిన ఆర్థిక పరిస్థితిని ఏడాది కాలంలో తమ ప్రజా ప్రభుత్వంలో గాడిన పెట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. కేసీఆర్ పాలనలో చేసిన అప్పులు చెల్లించేందుకు తిరిగి అప్పులు చెల్లించాల్సిన దుస్థితిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇదే విషయాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు వివరించామని తెలిపారు. ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో

# మోడీ–అదానీ భాయ్ భాయ్

బ్లాక్ మాస్క్‌లతో ప్రతిపక్షాల మార్చ్

నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంట్

ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు

రాజ్యసభలో కరెన్సీ కట్టల కలకలం

(ప్రజాతీర్పు ప్రతినిధి,న్యూఢిల్లీ )



'మోడీ–అదానీ భారు బారు' అంటూ ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) తో విచారణ జరిపించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు మార్చ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఉభయ సభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు 'మోడీ–అదానీ భాయ్

- మిగతా 2వ పేజీలో

### రేవతి కుటుంబానికి 25లక్షల పరిహారం





# డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు..

(మొదటి పేజీ తరువాయి)

యువత బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో 14వేల మంది హౌంగార్డులు పని చేస్తున్నారనీ, వారికి ప్రస్తు తం రోజుకు రూ. 921 వేతనం ఇస్తు న్నారనీ, దాన్ని రూ.వెయ్యికి పెంచు తు న్నామన్నారు. వారికి ఇచ్చే వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను నెలకు రూ.వంద నుంచి రూ.200కు పెంచుతున్నామని చెప్పారు. దురదృష్టవశాత్తు ఎవరైనా హెూంగార్డులు సహజ మరణం, లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రక టించారు. ఇవన్నీ 2025 జనవరి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. తీవ్రవాదుల దాడిలో ఐపీఎస్ అధికా రులు మరణిస్తే రూ.2 కోట్ల ఎక్స్ గ్రేషియా చెల్లించేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. పోలీసుల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నా మనీ, దానిలో హౌంగార్డు నుంచి డీజీపీ వరకు ఏ హౌదాలో ఉన్న వారైనా, తమ పిల్లలకు ప్రవేశం తీసు కోవచ్చని చెప్పారు. పోలీస్ ఉద్యోగం భావోద్వేగంతో కూడినదనీ, ప్రభుత్వ ప్రతిష్ట వారి చేతుల్లోనే ఉంటుందన్నారు. నేరగాళ్ల హౌదాను చూసి రాష్ట్రంలోని 94 వేలమంది పోలీసుల్లో ఏ ఒక్కరూ వెనక్కి తగ్గొద్దని అన్నారు. బాధితుల పట్ల పోలీసులు గౌరవ, మర్యాదలతో ఉండాలనీ, ఏ ఒక్క పోలీసు అధికారో చేసే తప్పుడు పనులకు మొత్తం పోలీసుశాఖ అప్రతిష్ట పాలు అవ్వాల్సి వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లు, కబ్జారాయుళ్లతో కలిసిమెలిసి ఉండటం కాదనీ, పోలీసు పేరు వినిపిస్తే నేరగాళ్లు భయపడేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజా ప్రతినిధులు, పేదలు, సామాన్యులు, బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారికి పోలీసులు అండగా ఉండాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమి స్తున్నామని చెప్పారు. వారి సమస్యల ను ప్రభుత్వాలు మానవీయ కోణంలో చూడాలనీ, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇచ్చి అండగా ఉంటామని తెలిపారు. పోలీసు, అగ్నిమాపక శాఖ లో ఇప్పటి వరకు 15వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. ప్రస్తుతం పోలీసుశాఖలో కిందిస్థాయి పోస్టుకు కూడా పోస్టు గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీలు చేసిన వారు వస్తున్నారనీ, వారి చదువు, జ్ఞానాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ట్రాఫిక్ అసిస్టెంట్ రెన్యువల్ సర్టిఫికెట్లు అందచేశారు. అంతకు ముందు హుస్సేన్‌సాగర్‌పై భారత వాయుసేన నిర్వహించిన విమాన విన్యాసాలు ఆహూతులను ఆకర్షించాయి. ఈనెల 8న కూడా విమాన విన్యాసాలు నిర్వహిస్తామని భారత వాయుసేన అధికారులు తెలిపారు. యువతరానికి సైబర్ క్రైమ్ గుర్తింపు, నియంత్రణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. మాదకద్రవ్యాల నియంత్రణ కోసం 'టీజీ న్యాబ్'కు డీజీపీ స్థాయి అధికారిని నియమించాం. తద్వారా రాష్ట్రంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి గంజాయి, డ్రగ్స్‌ను అరికడుతున్నాం. భవిష్యత్‌ను అంధకారం చేసే డ్రగ్స్ విష వలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిక్షణ పొందిన వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పించాలి. పిల్లల భవిష్యత్ బాధ్యతను పాఠశాలల యాజమాన్యాలు కూడా స్వీకరించాలి.ఆ మేరకు విద్యా సంస్థల యాజమాన్యాలతో పోలీసు కమిషనర్లు సదస్సులు నిర్వహించాలి.




# తెలంగాణలో 7 నవోదయ, ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు.. కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్!

దేశంలో కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణలో 8 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీలోని అనకాపల్లి, వలసపల్లె (చిత్తూరు జిల్లా), పాలసముద్రం (సత్యసాయి జిల్లా), తాళ్లపల్లి (గుంటూరు), నందిగామ(కృష్ణా జిల్లా), రొంపిచర్ల(గుంటూరు), నూజివీడు (ఏలూరు జిల్లా), ఢోన్ (నంద్యాల జిల్లాలో) ప్రాంతాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఇక తెలంగాణలో జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో 7 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేయబోయే 85 కేంద్రీయ విద్యాలయాల కోసం రూ.5872 కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. ఇవి అందుబాటులోకి వస్తే ఒక్కో కేంద్రీయ విద్యాలయంలో 960 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ఇక కొత్తగా 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు రూ.2359.82 కోట్ల వరకు ఖర్చు కానుంది. ఒక్కో నవోదయ విద్యాలయంలో 560 మంది విద్యార్థులకు అవకాశం దక్కనుంది.

# మోడీ-అదానీ భాయ్ భాయ్

(మొదటి పేజీ తరువాయి)

భాయ్' అంటూ ఇంగ్లీష్‌లో రాసి ఉన్న బ్లాక్ మాస్క్‌లు ధరించి నిరసన తెలిపారు. చేతిలో ఎరుపు రంగులోని రాజ్యాంగ ప్రతిని పట్టుకొని పార్లమెంట్ పాత భవనం నుంచి పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐఎంఎల్, ఆర్జేడీ, జేఎంఎం, డీఎంకే, ఎన్సీపీ, ఆప్, ఐయూఎంఎల్, వీసీకే, కేరళ కాంగ్రెస్ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ, అదానీకి వ్యతిరేకంగా ఎంపీలు నినాదాలతో హౌరెత్తించారు. 'మోడీ - అదానీ ఏక్ హై, మోడీ-అదానీ భారు భారు' అంటూ నినదించారు. ఈ మార్చ్ ముగింపులో భాగంగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ అదానీ వ్యవహారంపై జేపీసీతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అదానీని అరెస్ట్ చేయాలన్నారు. అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు మోడీ సర్కార్ భయపడుతోందని ప్రియాంక గాంధీ తెలిపారు. ఇలాంటి పరిస్థితి అసలు ఎందుకు వచ్చిందని కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అదానీ వ్యవహారంపై దద్దరిల్లిన లోక్‌సభ

లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్షాలు అదానీ వ్యవహారంపై ఆందోళన చేపట్టాయి. దీంతో సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు 'మోడీ అదానీ భారు భారు' అని రాసిన నల్ల మాస్కులు ధరించారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై 'ద్రోహి' అంటూ దూషించినందుకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రపై కాంగ్రెస్ ఎంపీ హిబి ఈడెన్ ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు.



### రాజ్యసభలో డబ్బుల కట్టల కలకలం

రాజ్యసభలో డబ్బుల కట్టల వ్యవహారం కలకలం సృష్టించింది. దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య గందరగోళం నెలకొంది. రాజ్యసభలో గురువారం రూ.500 నోట్ల కట్టలు కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటులో దొరికాయని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అన్నారు. దీనిపై విచారణకు ఆదేశించానని తెలిపారు. అభిషేక్ సింఘ్వీ పేరు ఎత్తడంపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ జరుగుతుందని చెప్పినప్పుడు, ఫలాన సభ్యుడి పేరును ఎలా ప్రకటిస్తారని ధ్వజమెత్తారు.

### నేను 1.30 గంటలకే పార్లమెంట్ నుంచి వెళ్లిపోయ్నా అభిషేక్ సింఘ్వీ

అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. "ఇప్పుడే మొదటిసారి విన్నా. ఇప్పటి వరకు దాని గురించి వినలేదు. నేను రాజ్యసభకి వెళ్ళేటప్పుడు ఒక రూ.500 నోటును తీసుకువెళతాను. మొదటిసారి విన్నాను. నేను నిన్న మధ్యాహ్నం 12.57 గంటలకు సభలోకి వచ్చాను. మధ్యాహ్నం 1 గంటకు సభ్యులు ఎక్కువ మంది వచ్చారు. అప్పుడు నేను 1:30 గంటల వరకు అయోధ్య ప్రసాద్‌తో క్యాంటీన్‌లో కూర్చున్నాను. ఆపై నేను పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను" అని కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ అన్నారు. తన సీటుపై ఉన్న నగదు గురించి తనకు తెలియదనీ, చైర్మెన్ జగదీప్ ధన్కర్ ప్రకటన ద్వారా మాత్రమే ఈ సంఘటన గురించి తెలుసుకున్నానని పేర్కొన్నారు. రాజ్యసభలో నోట్ల ఘటనపై దర్యాప్తు చేయాలని అభిషేక్ సింఘ్వీ డిమాండ్ చేశారు. తన సీటు నుంచి నగదు రికవరీ విచిత్రమనీ, ఇది ముమ్మాటికి భద్రతాలోపమని తెలిపారు. ఎవరైనా సభ్యుడు సభకు గైర్హాజరైతే, ఆయన సీటుపైన గంజాయి వేయకుండా గాజు ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేయాలని సింఘ్వీ డిమాండ్ చేశారు. ప్రతి సమస్యపై రాజకీయాలతో ముడిపెట్టడం మన వ్యవస్థను చెడుగా చూపుతుందని స్పష్టం చేశారు. సభలోని ప్రతిదీ "చౌక వ్యూహాలు", ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారితీయకూడదనీ, "ఎంపీల స్థాయిని కించపరిచేలా" చేయరాదని అన్నారు. ఎంపీలు ఇంటికి వెళ్లే ముందు తమ సీటుకు తాళం వేసి ఉండేలా ప్రతీ సీటు చుట్టూ ముండ్ల తీగలు వేయాలని లేదా గ్లాస్ ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

# డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)

గర్వకారణమని వెల్లడించారు. ఎన్ని ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే, అన్ని ఎక్కువ రాయితీలు మా ప్రభుత్వం ఇస్తుందని , పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. నదుల అనుసంధానంతో నీటి కొరత అనేదే ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మారబోతోందని తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో తీరప్రాంతం ఒకటని, తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో వచ్చిన అనేక సమస్యలను అధిగమిస్తున్నామని, . సెకండ్ క్వార్టర్ లో, దేశ గ్రోత్ రేట్ 8 % అయితే, ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ 8.75% కి వచ్చామని తెలిపారు.

# రేవతి కుటుంబానికి 25లక్షల పరిహారం

అల్లు అర్జున్ కథానాయకుడిగా రూపొందిన 'పుష్ప2' సినిమా గురువారం విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రీమియర్ సందర్భంగా అల్లు అర్జున్ అండ్ టీమ్ హైదరాబాద్ సంధ్య థియేటర్‌కు రావడంతో అక్కడ జరిగిన తొక్కిసలాట కారణంగా రేవతి అనే ఓ మహిళ మృతి చెందారు. ఈ విషయంపై శుక్రవారం అల్లు అర్జున్ స్పందిస్తూ సోషల్‌మీడియా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. 'మేం ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కి వెళ్లాం. అక్కడ జరిగిన తొక్కిసలాటలో కొందరికి దెబ్బలు తగిలాయని తెలిసింది. రేవతి అనే మహిళ మృతి చెందిందనీ, ఆమె కుమారుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలియగానే షాక్‌కు గురయ్యాను. థియేటర్‌కి వెళ్లి అభిమానులతో కలిసి సినిమా చూడటం 20ఏళ్లుగా నాకు అలవాటు. ఆ ఆనవాయితీ ప్రకారం వెళ్లాను. కానీ ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని మాత్రం అనుకోలేదు. ఇది నన్ను తీవ్రంగా కలచివేసింది. రేవతి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మేం ఎంత చేసినా ఆ కుటుంబానికి ఎదురైన లోటుని పూడ్చలేం. నా వంతు పరిహారంగా 25లక్షలు వారి కుటుంబానికి అందజేస్తున్నాను. అంతేకాక ఆమె కుమారుడి మెడికల్ ఖర్చులు కూడా భరిస్తానని తెలియజేస్తున్నాను. ఇక ఆ కుటుంబం బాధ్యత నాదే.' అని తెలిపారు.


# చేతులు పట్టుకుని.. చలోక్తి విసిరి..

సభలో ఎన్ని వాగ్యుద్ధాలు చేసుకున్నా.. వేరే సందర్భాల్లో కలుసుకున్నప్పుడు రాజకీయ నాయకులు సరదాగా ముచ్చట్లు చెప్పుకోవడం సహజమే! శుక్రవారం పార్లమెంటు ప్రాంగణంలో అలాంటి దృశ్యమే కనిపిం చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంటు ఆవరణలో సర్కారు 'మహా పరినిర్వాణ్ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించింది. రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు.. అంబేద్కర్ చిత్రప టానికి నివాళులు అర్పించారు. కాగా, ఆ సమయంలో ఖర్గే ప్రధాని మోదీ వద్దకు వెళ్లి ఆయనతో కరచాలనం చేశారు. ఖర్గే ఏం చలోక్తి విసిరారో ఏమోగానీ.. మోదీ పెద్దగా నవ్వారు. వారిద్దరూ అలా చేతులు పట్టుకుని, కాసేపు నవ్వుతూ మాట్లాడుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# పదేండ్లలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన అప్పుల గురించి మాజీ ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ పాలనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులు (కేటీఆర్) అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రూ.52,118 కోట్లు అప్పు తెస్తే, బీఆర్ఎస్ పదేండ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందనీ, వారు చేసిన అప్పుకు ఈ ఏడాది నుంచి అసలు, వడ్డీ కలుపుకుని రూ.64,516 వేల కోట్లు చెల్లించినట్టు చెప్పారు. రూ.24 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామనీ, వివిధ సంక్షేమ పథకాలకు రూ.61 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. ప్రతి పైసాకు జవాబుదారీతనంతో వ్యవహరిస్తున్నామని అన్నారు.. జాబ్ క్యాలెండర్‌తో క్రమపద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్టు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై వేసిన విచారణ కమిటీ నివేదిక సమర్పించిందనీ, దాన్ని ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదనడానికి సూచనగా విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోందనీ, ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్ అవస రాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రణాళి కాబద్ధంగా ముందుకెళ్తున్నట్టు చెప్పారు. త్వరలోనే కొత్త ఎనర్జీ పాలసీని తీసుకువ స్తున్నామనీ, అందులో సంప్రదాయ, సంప్ర దాయేతర ఇంధన వనరుల వినియో గానికి సంబంధించి స్పష్టత వస్తుందని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కూడా విధ్వంసం చేసిందనీ, భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు



సబ్ క్రిటికల్ టెక్నాలజీ వినియోగంతో సమయానికి అనుమతులు రాక ప్రాజెక్టు వ్యయం రూ.7,290 కోట్ల నుంచి రూ.10,515 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. ప్రతి ఏటా రూ.175 కోట్లు నష్టం భరించాల్సి వస్తోందనీ, దీని మొత్తం ప్రాజెక్టు వ్యయంగా మారి వినియోగదారులపై భారంగా మారు తుందని వివరిం చారు. ఇలాంటి ప్రాజెక్టునే జార?ండ్ రాష్ట్రంలో ఎన్టీపీసీ అతి తక్కువ పెట్టుబడితో నిర్మించిందని చెప్పారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు సంబంధించి గ్రామసభ విషయంలో కోర్టు చెప్పిన సూచనలను బీఆర్ఎస్ అమలు చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తి చేసినట్టు తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లకు, 200 యూనిట్లలోపు గృహ వినియోగదారులకు, అన్ని విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికీ గృహ వినియోగదారులకు సంబంధించి 3,64,57,380 జీరో బిల్లులు జారీ చేసినట్టు చెప్పారు. విద్యుత్ ఎమర్జెన్సీ టీంలను ఏర్పాటు చేసి మొదటి దశలో హైదరాబాద్‌లో మొబైల్ వాహనాలను ప్రవేశపెట్టినట్టు భట్టి ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ 2047 వరకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నదని తెలిపారు. అధికారంలో రాగానే నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 1.2 కోట్ల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వారానికి రెండు రోజులు నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తులను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా డిజిటలైజ్ చేయిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 1.1 కోట్ల కుటుంబాల సర్వే పూర్తయిందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం సంపూర్ణమైన స్వేచ్ఛనిస్తూ భావ వ్యక్తీకరణను గౌరవిస్తూ, ప్రతిపక్షాలను కలుపుకుంటూ పాలన చేస్తున్నదన్నారు. శని, ఆది, సోమవారాల్లో నిర్వహించే ప్రజాపాలన ఉత్సవాలు (కార్నివాల్)లో అందరూ పాల్గొనాలని పిలుపుని చ్చారు. బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు సమ క్రమంగా విడుదలవుతున్నాయని చెప్పారు. సాంకేతిక కారణాలతో ఆగిన వారికి కూడా రుణమాఫీ చేసినట్టు తెలిపారు. సంకల్పబలం ఉంటే ఏదైనా చేయొచ్చని వ్యాఖ్యానించారు. తమ వైఫల్యాల నుంచి ఆనందం పొందాలని ఆశించే వారికి ఆ అవకాశం ఇవ్వబోమనీ, విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. శంకర్ పల్లిలో భూమిని అన్యాక్రాంతం కానివ్వబోమనీ, అక్కడ పవర్ ప్రాజెక్టు వస్తుందని వెల్లడించారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా శ్రీ శత చండి యాగం ప్రారంభం





చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వలన నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు . ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందని దానికి కావలసినటువంటిది ధ్యానం మరియు పూజా కైంకరియాలని వారు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత యొక్క పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని మరియు సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు. జగన్మాతగా పేరొందిన చండీమాతను ఆరాధించడం పూర్వజన్మ సుకృతం అని అభివర్ణిస్తూ ప్రతి ఒక్కరూ చండీమాత పూజా కార్యక్రమాలను చాలా విశేషంగా నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీస్సులతో విజయం సాధించాలని చెప్పారు. రెట్టింపైన భక్తి పారవశ్యముతో ఈ సంవత్సరం కూడా ఈ క్రతువును ఈరోజు చాలా వైభవోపేతంగా వేద గోష మధ్య అట్టహాసంగా గురు వందనంతో ప్రారంభించి, కలశ స్థాపన చేసి గోమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించి చండీ పారాయణం చేసి ఆ చండీమాత యొక్క కరుణాకటాక్షములు అందరికి సిద్ధించే విధంగా వేడుకలు చాలా గొప్పగా శోభయమానంగా ప్రారంభించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ గారి మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్సై ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. రేపు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించారు వేడుకలలో భాగంగా భక్తులు ఆలపించినటువంటి చండీమాత గేయాలు చాలా ఆలోచింపచేసాయి.

## రాజ్యసభకు వెళ్లిన ప్రతిసారి ఒకే ఒక్క 500 నోటు పట్టుకెళ్తా: అభిషేక్ సింఘ్వీ



రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద .. గురువారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా నదును గుర్తించారు. ఈ అంశంపై ఇవాళ సభలో దుమారం రేగింది. అయితే ఆ ఘటన పట్ల తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికైన సింఘ్వీ ఓ వీడియో ద్వారా ప్రకటన చేశారు. రాజ్యసభకు వెళ్తున్న సమయంలో.. ఒకే ఒక్క రూ.500 నోటు పట్టుకెళ్లుతానని సింఘ్వీ తెలిపారు. తన సీటు వద్ద నోట్ల కట్టలు ఉన్న విషయాన్ని మొదటిసారి విన్నట్లు చెప్పారు. గురువారం రోజున మధ్యాహ్నం 12.57 నిమిషాలకు సభలోకి వెళ్లానని, ఆ తర్వాత సరిగ్గా ఒంటి గంటకు సభ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత క్యాంటీన్‌లో అయోధ్య రామిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు కూర్చున్నట్లు చెప్పారు. సభలో 3 నిమిషాలు, క్యాంటిన్‌లో 30 నిమిషాలు మాత్రమే ఉన్నానని, దీనిపై కూడా రాజకీయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో 222 సీటు నెంబర్‌ను అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. అయితే ఆ సీటు వద్ద నగదు లభించిన అంశంపై విచారణ చేపట్టనున్నట్లు చైర్మెన్ ధనకర్ తెలిపారు.

## మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా బీజేపీ నేత కాళిదాస్ కొలాంబ్‌కర్

బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకంగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర



ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

## విజయవంతంగా శాటిలైట్‌ను ప్రయోగించిన ఇరాన్

ఇవాళ స్పేస్ ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. సామన్-1 స్పేస్ టగ్‌ను పరీక్షించినట్లు ఇరాన్ మిలిటరీ ఇవాళ తన ట్వీట్ ద్వారా ప్రకటించింది. సిమోర్గ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా సామన్-1ను ప్రయోగించారు. దీనితో పాటు రెండు అదనపు పేలోడ్స్‌ను కూడా ప్రయోగించారు. ఇమామ్ ఖోమినేఇ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ప్రయోగించినట్లు ఇరాన్ మిలిటరీ వెల్లడించింది. ఈ ప్రయోగంతో ఇరాన్ సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతరిక్షంలోకి స్పేస్ టగ్‌ను ప్రయోగించింది. స్వదేశీయంగా డిజైన్ చేసి, ఉత్పత్తి చేశారు. స్వంతగా తయారు చేసిన శాటిలైట్ లాంచ్ వెహికిల్ ద్వారా ఈ పరీక్ష చేపట్టారు. సామన్-1తో పాటు క్యూబ్‌సాట్, ఓ రీసర్చ్ పేలోడ్ కూడా ఉన్నది. భూ కక్ష్యలోకి ఆ పేలోడ్స్‌ను



పంపించారు. టూ స్టేజ్ ఎస్ఎల్వీ.. సిమోర్గ్. దీంట్లో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇరాన్ రక్షణ శాఖ దీన్ని డెవలప్ చేసింది. సుమారు 300 కిలోల బరువు ఉన్న పేలోడ్స్‌ను సామన్ మోసుకెళ్లింది.

## వేములవాడ ఎం ఆర్ పీ ఎస్ కార్యవర్గం ఎన్నిక

(ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం లో భాగంగా.. ఈ రోజు వేములవాడ రూరల్ అర్బన్ ఇంచార్జ్ ఎం ఆర్ పీ ఎస్ జిల్లా కన్వినర్ యెలగందుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పీ, ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండ థామస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగలి సీనియర్ నాయకులు అవునూరి లచయ్య మాదిగ నాయకులు తర్రె శెంకరయ్య మాదిగ ఏడెల్లి మల్లయ్య మాదిగ, సామల ప్రతాప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.. ఇందులో వేములవాడ మండల కమిటీ



గౌరవఅధ్యక్షులుగా కొమ్ము శేంకర్, అధ్యక్షులుగా.. జింక శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు గా..పడిగేల బాబు మాదిగ, కట్కూరి లక్ష్మణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా.. దోమకొండ మహేందర్ మాదిగ, కార్యదర్శులుగా.. జింక శేఖర్ మాదిగ నేదురి జనార్దన్ మాదిగ, సంయుక్త కార్యదర్శులు గా.. పూదూరి ప్రేమ్ మాదిగ,గుడిసె ప్రవీణ్ మాదిగ ,పూదూరి రాజు మాదిగ, ప్రచార కార్యదర్శులుగా.. కొమ్ము రవి మాదిగ, కొలపూరి రాజమల్లు మాదిగ, కార్యవర్గ సభ్యులు ఎర్రెల్లి భాస్కర్ మాదిగ ల్యాగాల ప్రసాద్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా.. నూతన అధ్యక్షులు జింక శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎం ఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రానున్న రోజుల్లో ఎలాంటి కార్యక్రమాలకి పిలుపునిచ్చిన పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ, నాకు అధ్యక్షులు గా అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## తొలి సమావేశంలోనే షిండే అందుకు అంగీకరించారు : దేవేంద్ర ఫడ్నవీస్

మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం సాయంత్రం ముంబైలోని ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్‌లు కూడా ప్రమాణం చేశారు. ఇక సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత ఫడ్నవీస్ తొలిసారి ఓ జాతీయ మీడియా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా ఏక్‌నాథ్ షిండే గురించి ప్రస్తావించారు. ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి విజయం అనంతరం జరిగిన తొలి సమావేశంలోనే బీజేపీ నేత సీఎంగా ఉండేందుకు ఏక్‌నాథ్ షిండే అంగీకరించారని స్పష్టం చేశారు. అయితే, షిండే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి ప్రభుత్వం సజావుగా సాగేందుకు నాయకత్వం వహిస్తే చాలని శివసేనలోని ఓ వర్గం భావించినట్లు చెప్పారు. అదే సమయంలో షిండేనే సీఎంగా ఉండాలని మరో వర్గం కోరుకున్నట్లు తెలిపారు. షిండేజీతో తనకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందని ఫడ్నవీస్ తెలిపారు. ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందే ఆయనతో భేటీ అయినట్లు చెప్పారు. అప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం అంశాలపై చర్చించినట్లు వివరించారు. ఆ భేటీలోనే ఉపముఖ్యమంత్రిగా ఉండేందుకు షిండే అంగీకరించారని ఫడ్నవీస్ వెల్లడించారు. ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ క్రమంలో సీఎం ఎవరన్నదానిపై కూటమి నేతలు తీవ్రంగా చర్చలు జరిపారు. ఫడ్నవీస్‌నే సీఎంగా చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. అయితే, ఇన్నిరోజులూ సీఎంగా చేసిన షిండే ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవిని అంగీకరించలేదని వార్తలు వచ్చాయి. దీంతో కూటమిలో విభేధాలు మొదలయ్యాయంటూ విపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేశాయి. వాటన్నింటికీ చెక్‌పెడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది.



## ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక.. రష్యాలో జల ప్రవేశం

భారతీయ నౌకాదళంలోకి కొత్త యుద్ధ నౌక వస్తోంది. ఐఎన్ఎస్ తుషిల్ డిసెంబర్ 9న నేవీలో కలవనున్నది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో ఆ నౌకను జలప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటున్నారు. క్రివాక్-3 క్లాస్ ఫ్రిగేట్‌కు చెందిన అప్‌గ్రేడ్ వర్షన్ ఐఎన్ఎస్ తుషిల్ . 1135.6 ప్రాజెక్టులో భాగంగా ఈ యుద్ధనౌకలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి ఆరు నౌకలు సర్వీసులో ఉన్నాయి. మూడు తల్వార్ క్లాసు, మరో మూడు టెగ్ క్లాసు షిప్‌లు ఉన్నాయి. తల్వార్ క్లాసు నౌకలను సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని బాల్టిస్కీ షిప్‌యార్డులో, మిగితా మూడు కాలినిన్‌గ్రాడ్‌లోని యాంటర్ షిప్‌యార్డులో తయారు చేశారు. అయితే ఇదే సిరీస్‌కు చెందిన ఏడవ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తులసి. ఈ యుద్ధ నౌక తయారీ కోసం 2016లో రోసోబోరన్ ఎక్స్‌పోర్ట్, ఇండియన్ నేవీ, భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఐఎన్ఎస్ తుషిల్ 125 మీటర్ల పొడువు.. 3900 టన్నుల బరువు ఉంది. రష్యా, ఇండియన్ టెక్నాలజీతో దీన్ని తయారు చేశారు. కొత్త డిజైన్‌తో ఆ నౌకకు స్టీల్త్ ఫీచర్లను ఇచ్చారు. భారత నేవీ స్పెషలిస్టులు, సెవిరినోయి డిజైన్ బ్యూరో నిపుణులు దీన్ని డిజైన్ చేశారు. 33 శాతం మేడిన్ ఇండియా పరికరాలను వాడారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కేల్ట్రన్, నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ టాటా, ఎల్‌కోమ్ మెరైన్, జాన్సన్ కంట్రోల్ ఇండియా సంస్థలు పరికరాలను తయారు చేశాయి.



## రైతుల ఆందోళన.. ఆ 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్

రైతులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ హర్యానాలో రైతులు ఆందోళనకు దిగారు. భారీ సంఖ్యలో రైతులు శంభు బార్డర్‌కు చేరుకుని ర్యాలీగా ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రైతుల ఆందోళనకు సంబంధించి ఎవరైనా పుకార్లు పుట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా జిల్లాలోని 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. అయితే బ్యాంకింగ్, మొబైల్ రీచార్జ్ సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొన్నారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఆ మేరకు టెలికామ్ ప్రొవైడర్లకు కూడా తగిన సూచనలు చేసింది. కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అంబాలా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆందోళనలో భాగంగా వారు చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు.

# పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యత : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**



జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు)సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,

### ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు కొలిమి మల్లేశం

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

విశ్వ జ్ఞాని ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఎన్సాన్ పల్లి లో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆ మహనీయుని స్మరించుకుంటూ భారత దేశంలో కుల నిర్మూలన అంటరానితనం అసమానతలు రూపుమాపలని కృషి చేశాడు ఈ దిశలో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి భారత పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం హక్కులతో పాటు ఉద్యోగ రాజకీయ మరియు అన్ని రంగాలలో అవకాశాలు సమానంగా అందాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పుల్లూరి మల్లేశం, కొలిమి బిక్షపతి, యాదగిరి, కడుపు కనకయ్య, ముఖ్యర సంజీవులు, కనకయ్య, నరేష్,మహేష్,నారాయణ దాకాని యాదగిరి,శర్వాయ, మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆలోచనతోనే భారత్ అభివృద్ధి

### హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 6 ( ప్రజా తీర్పు విలేఖరి )**

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో కూడిన రాజ్యాంగం అనుసరించడం వల్లనే నేడు భారతదేశం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతున్నదని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఓడితుల సతీష్ బాబు అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన అంబేద్కర్ తోనే సాధ్యమైందని అన్నారు నేడు భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి అంటే అది అంబేద్కర్ కృషి వల్లనే జరిగిందని ఆయన కొనియాడారు నిరుపేద కుటుంబం నుండి రాజ్యాంగ రచయిత గా ను ఎదిగిన అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎం సుధీర్ కుమార్ ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య,ఉసకోయిల ప్రకాష్, కొలుగురి రాజు,అంబేద్కర్ సంఘం నాయకులు డ్యాగల సారయ్య, చెప్పాల ప్రకాష్ ఖండే సుధాకర్ తూముల సదానందం అంబాల చక్రపాణి మాడుగుల అశోకు గజ్జల రమేష్ సిద్దు మల్ల రమేష్ మాడుగుల సంపత్ తాళ్లపల్లి ఐలయ్య శనిగరం సదానందం కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎండపల్లి మండల కేంద్రంలో అంబెడ్కర్ వర్ధంతి

**ఎండపల్లి డిసెంబర్ 06(ప్రజాతీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మండల మాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబెడ్కర్ రాజ్యాంగాన్ని రచించి, యావత్ భారత దేశ పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన దేవుడని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు రెడ్డి మల్ల తిరుపతి, బంద్ర.గంగాధర్ , దేవి రవీందర్,దేవి అనిల్ కుమార్,శ్రీనివాస్ రాజలింగయ్య, స్వామి జూపాక నరేష్ దేవి చందు తదితరులు పాల్గొన్నారు.





## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల నైపుణ్యాలు మెరుగుపడతాయి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 06)**

నిర్మల్ పట్టణము లోని సెయింట్ థామస్ పాఠశాలలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్, అధికారులు, అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా మామడ మండలం పొన్కల్ ప్రభుత్వ పాఠశాల ఎన్ సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలన్న కుతూహలం, శోధన, పరిశీలన వంటివి పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు కొనసాగుతుందని విద్యార్థులకు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా సొంతంగా ఇటువంటి వైజ్ఞానిక ఆవిష్కరణలు తయారు చేయగలుగుతారని అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 800 మంది విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేశారని తెలిపారు. చేసిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనల నుండి ఎక్కువ సంఖ్యలో రాష్ట్రస్థాయిలోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం ఎన్ సిసి అధికారులకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్, అతిథులు తిలకించారు. విద్యార్థులందరిని వారు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనల గురించి సమాచారాన్ని అడిగి రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలి, తహసిల్దార్ రాజు, ఎసిజిఈ పద్మ, ఎస్ఓ సలోమి కరుణ, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉండేది టీఆర్ఎస్ పార్టీ

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు

**భీమదేవరపల్లి,డిసెంబర్ 6 ( ప్రజా తీర్పు విలేఖరి )**



కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండేది టిఆర్ఎస్ పార్టీ నేనని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వి.సతీష్ బాబు స్పష్టం చేశారు శుక్రవారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త భూనాద్రి లక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా బిఆర్ఎస్ చేసిన ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్కును ఆమె కుటుంబ సభ్యుడైన వెంకట స్వామికి సతీష్ బాబు అందజేశారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్‌తోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువజన ఫలితాలలో మల్యాల మండల నాయకుల సత్తా

**ప్రజాతీర్పు , 6 డిసెంబర్ 2024 మల్యాల**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**

శుక్రవారం రోజున మల్యాల మండల కేంద్రము లోని మహాలక్ష్మి ఫాంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వెల్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యువజన ఫలితాలలో మల్యాల మండల నాయకులు సత్తా చాటారని , కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి సంబంధించి ఓటింగ్ ప్రాతిపదికన ఎన్నికలు నిర్వహించగా పోటీలో పాల్గొన్న మల్యాల మండలానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ యువజన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన వెల్మ కృష్ణారెడ్డి , చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శిగా తాటిపల్లి గ్రామానికి చెందిన శ్రీకోటి శ్రీకాంత్, మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మల్యాల కు చెందిన శనిగారపు తిరుపతి, ఉపాధ్యక్షుడిగా నాగుల సంజీవ్ గౌడ్ గెలుపొందడంతో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ లో నూతన ఉత్సాహం నెలకొందని ఈ సందర్భం గా వెల్మ కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక సంస్థల ఎన్నికలలో 30 శాతం యువతకు స్థానం కల్పిస్తానని చెప్పడం జరిగిందనీ అయన గుర్తు చేశారు. జిల్లాల , నియోజిక వర్గ స్థాయిలో గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి పోటీలో గెలిచిన నాయకులు తమకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ. కార్యక్రమం లో నాయకులూ వెల్మ లక్ష్మారెడ్డి , శనిగరపు తిరుపతి , శ్రీకోటి శ్రీకాంత్ , నాగుల సంజీవ్ గౌడ్ , కట్కూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం

## ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ శేషాంజన్ స్వామి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**

కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం ముందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో ఆర్పి చంద్రకాంత ద్వార శ్రీకారం డ్వాక్రా మహిళ కాటాడి కృష్ణవేణి ఆరు లక్షల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం శుభ సూచకమని ఎమ్మెల్యే అన్నారు మహిళా సంఘాలు బ్యాంకులలో లోన్లు తీసుకొని సొంత అవసరాలకు వాడుకోకుండా ఇటువంటివి వారి కాళ్లపై వారే నిలిచిన విధంగా ఇటువంటివి క్యాంటీన్లు ప్రారంభిస్తే వారు కూడా నలుగురికి ఉపాధి కల్పించిన వారు అవుతారని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వం ద్వాక్రా మహిళలకు అనేక రకములైన లోన్లను మంజూరు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు వారు గ్రూపుల వారిగా ఏదైనా బిజినెస్ చేసుకొనుటకు లోన్లు సద్వినియోగపరచుకొని వారి కాళ్లపై వారే నిలుచునే విధంగా ఇటువంటివి క్యాంటీన్లు ఏర్పాటు చేసుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాహకులు కాటాడి కృష్ణవేణి మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా పిండి వంటలు చేస్తూ అన్ని షాపులలో ప్రతిరోజు అమ్మకాలు జరిపే దానిని ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉందని ఇన్ని రోజులు నేను పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని ప్రభుత్వం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తున్నారని దానిలో భాగం గానే ఆరు లక్షల రూపాయలతో దీన్ని నిర్మించడం జరిగిందని మావద్ద టీ కాఫీ టిఫిన్ భోజనము స్వీట్స్ స్నాక్స్ లభిస్తాయని నాణ్యమైన భోజనము సరసమైన ధరలకు అందిస్తామని ఆర్డర్లపై క్యాటరింగ్ సప్లై చేస్తామని ప్రతి ఒక్కరూ మా డాక్రా సంఘాలను ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరూ ఇందిరా మహిళా శక్తి ద్వారా లబ్ధి చేకూరే విధంగా చేసుకోవాలని వారన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి మాట్లాడుతూ ఐదు కోట్ల రూపాయల టార్గెట్ కి రెండు కోట్ల రూపాయలు ఇప్పటికీ వివిధ పథకాల ద్వారా అందజేయడం జరిగిందని ఇంకా దాదాపుగా మూడు కోట్ల రూపాయలు టార్గెట్ ను మార్చి వారకి పూర్తి చేస్తామని ప్రతి ఒక్కరూ ప్రతి మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మహిళలు వారి కాళ్లపై వారు నిలుచునే విధంగా ప్రభుత్వము ఇటువంటి పథకాలు తీసుకురావడం జరుగుతుందని ఈ పథకాలను దుర్వినియోగపరచుకోకుండా సద్వినియోగ పరచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి పిలిపినిచ్చినారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష మున్సిపల్ కౌన్సిలర్లు 13వ వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల 14వ వార్డు కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నిసా బేగం 12వ వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మి 24వ వార్డు కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ 25 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షాహిర బేగం 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ 19వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ జమలయ్య నాయకులు యూసుఫ్ రజాక్ సుధాకర్ మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## అధికారుల నుండి స్పష్టమైన హామీ రాకుంటే ఆమరణ నిరాహార దీక్ష అంటున్న నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**

జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు అక్రమాలకు గురికాకుండా మండల ప్రజల ప్రయోజనాల కొరకు సర్వే చేసి హద్దులు నిర్మించాలని రెవెన్యూ అధికారులకు ఇరిగేషన్ అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ ఉంటే ఎలా అంటూ శాంతియుతంగా జూలూరుపాడు తహసిల్దార్ కార్యాలయం ముందు దీక్షకు కూర్చోవటం జరిగి నేటికీ రెండవ రోజు అవుతున్న రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ స్పష్టమైన హామీ ఇచ్చిన దాఖలాలు లేవు బి.ఎస్.పి పార్టీ వివిధ కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు అదే విధంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా దీక్ష శిబిరంలోనే ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారని వారు తెలియజేశారు ఇలానే అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ గోర్ బంజర పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు భానోత్ దుర్గ ప్రసాద్ నాయక్ బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి సురేష్ నాయక్ హతిరాం నాయక్ రాము నాయక్ రాజు లాలూ నాయక్ లచ్చు నాయక్ హర్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో ప్లాగ్గింగ్ (చెత్త సేకరణ) కార్యక్రమం

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి ) ఆవరణంలో సిద్దిపేట మున్సిపల్ విభాగము మరియు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో ఫ్లాగ్గింగ్ (చెత్త సేకరణ) కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన లో భాగంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల ఆవరణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరిగింది. సేకరించిన మొత్తాన్ని మున్సిపల్ సిబ్బంది కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె.మాధవి, ఎన్. వనిత మరియు డిగ్రీ, కళాశాల డా. అయోధ్య రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఎం.శ్రద్ధానందం, కే.విశ్వనాథం, బి కృష్ణయ్య, డా. డి. పుణ్యమ్మ, జి. బాలకిషన్, డి నగేష్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ రచయితల సంఘం పదేళ్ల సాహిత్య సభలను విజయవంతం చేయండి..

### తెరసం పిలుపు

**సిద్దిపేట, జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

తెలంగాణ రచయితల సంఘం పదేళ్ల సాహిత్య సభలు ఈ నెల 8 న హైదరాబాద్ రవీంద్రభారతి లో జరుగుతాయని తెలంగాణ రచయితల సంఘం ప్రతినిధులు తెలిపారు.. సాహిత్య సభల కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రచయితల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, కవి, రచయిత పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్ రావు పేట యాదగిరి, సంఘం గౌరవ అధ్యక్షులు తోట అశోక్, %బూఖీ% రాష్ట్ర నాయకుడు %+%. తిరుపతి రెడ్డి, జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం, మరసం జిల్లా అధ్యక్షుడు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్ధంకి యాదగిరి, ప్రముఖ కవి పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి,మరసం ప్రతినిధి అలాజ్ %ూతీఎం% శ్రీనివాస్, లాల్ బహదూర్ శాస్త్రి.. నాంపల్లి రాజులు కరపత్రాన్ని విడుదల చేశారు.. 8 వతేది ఆదివారం ఉదయం 10:30 కి సాహిత్య సభలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ సభల్లో ప్రముఖ కవి, సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, %మీాజ% కవి, రచయిత దేశపతి శ్రీనివాస్, ప్రొఫెసర్ కాశీం, ఆచార్య భుజంగ రావు, వేణుగోపాల స్వామి, కొల్లాపురం విమల,ఆచార్య సూర్యా ధనంజయ్, డాక్టర్, ఏనుగు నరసింహా రెడ్డి, డాక్టర్ మామిడి హరికృష్ణ, నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, వి. శంకర్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొంటారని తెలిపారు, సభల్లో ప్రధానంగా తెలంగాణ ఆస్తిత్వ సాహిత్యం - వార్తమాన సందర్భం అనే అంశం పై సాహిత్య సభలు జరుగుతాయని తెలిపారు. ప్రముఖ సాహిత్య కారులు ప్రసంగిస్తారని తెలిపారు.. అనంతరం తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లా లకు చెందిన ప్రముఖ కవులచే కవి సమ్మేలనం జ రుగుతుందని తెలిపారు. ఈ సాహిత్య సభలకు సిద్దిపేట జిల్లా నుండి, మెదక్, సంగారెడ్డి జిల్లా ల నుండి కవులు, రచయితలు, సాహిత్య కారులు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు..



## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా రెడ్డి రవి

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల నవంబర్ 6**

సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా రెడ్డి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఈ ఎన్నుకున్నారు.అధ్యక్షులు రెడ్డి రవి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జి. రాజలింగం కార్యదర్శి షీలా కుమార్ కోశాధికారి శంకర్,సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ లుగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతీలాల్ వ్యవహరించారు నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు...ఫోరం ఐక్యతకు, సబ్జెక్టు అభివృద్ధికి జిల్లా కార్యవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. తమ ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులందరికీ అధ్యక్షులు రెడ్డి రవి, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తామని, ఫోరం తరపున చేపట్టే ప్రతి కార్యక్రమంలో బాధ్యతగా పనిచేస్తామని వారు తెలిపారు.

## గౌతమ్ నగర్ డివిజన్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ మేకల సునీత రాము

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (గడ్డం వినోద్):-**

రాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చాల్సిన అవసరం ఉందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి నీ పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మల్లికార్జున నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, నరహరి, బైరు అనిల్, నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, అనిత, వాసు, కావాలి శ్రీనివాస్, భాను, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

### నివాళులు అర్పించిన సేవా రత్న అవార్డు గ్రహీత గూడెల్లి యాకయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఫైవ్ ఇంక్లైన్ సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సివిల్ కొత్తగూడెం ఏరియా కాంట్రాక్టు కార్మికుల ఆధ్వరంలో అంబేద్కర్ చిత్రపటాముకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అరిపించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో సేవా రత్న అవార్డు గ్రహీత గుడెల్లి యాకయ్య, మాట్లాడుతూ పెదాలపాలిటీ పెన్నిధి దళిత రత్న భారత రత్న రాజ్యాంగ నిరుమాత బడుగు భళాహీనుల కోసం ఎంతో శ్రమించడని చివకి కొవ్వొత్తి లాగా కరిగి పొయ్యాడని తెలియచేసాడు ఈ క్రమములో విప్రభాకర్ గిరివిజయ్ ఆడమ్ చిన్న మోహన్ కుమార్ నాగేంద్ర శ్రీనివాస్ శశికాంత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

### జిల్లాలో హోమ్ గార్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయం: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 06)

62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని జిల్లా సాయుధ దళ ముఖ్య కార్యాలయము వద్ద గల పరేడ్ మైదానంలో శుక్రవారం హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీడా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా



విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఐ లు రామ్ నిరంజన్, శేఖర్, రామ కృష్ణ, రమేష్, ఆర్.ఎస్ఐ లు వినోద్, రవి కుమార్, రాజా శేఖర్, ఎం.రవి మరియు జిల్లా హోమ్ గార్డ్ లందరూ పాల్గొన్నారు



## పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకోవాలి...

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 06)**

పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకుననే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కూరగాయలు పండ్లు, పూలు ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, పార్కింగ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. వెజ్, నాన్ వెజ్ వ్యాపారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. చేపల మార్కెట్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భూనిర్వాసితులకు అండగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల

### అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదు

### – చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

### కెవిఆర్ మరియు శ్రీరాములు అందెల

**మహేశ్వరం నియోజకవర్గం**
**(ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను ఈరోజు లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిలి గారు లిజిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డిలి గారు లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్లి గారితో కలిసి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాములు గారు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిమాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంలి గారు, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# యాదవుల చైతన్యం అఖిల భారత యాదవ మహాసభ తోనే సాధ్యం

### గోకుల్ ట్రస్ట్ ద్వారనే సభ్యత్వ నమోదు

### యాదవ మహా సభ జిల్లా అద్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్



**ఎండపల్లి /వెల్గటూర్, డిసెంబర్ 06(ప్రజాతీర్పు ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల చైతన్యం అఖిల భారత యాదవ మహాసభ తోనే సాధ్యమవుతుందని, జగిత్యాల జిల్లాలో అఖిల భారత యాదవ మహాసభ అనుబందంగా గోకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసామని, దాని ద్వారనే మండలాల్లో యాదవ సంఘం కమిటీలను ఏర్పాటు తో పాటు సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడుతామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహా సభ వెల్గటూర్ మండల యాదవ సంఘ నాయకులతో కలిసి కోటిలింగాల లో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మల్లేష్ యాదవ్ మాట్లాడారు. అఖిలభారత యాదవ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షుల సారథ్యంలో ఇప్పటికే గోకుల్ ట్రస్ట్ ను రిజిస్ట్రేషన్ చేశామన్నారు .దీని ద్వారా గ్రామ యూనిట్ గా సభ్యత్వ నమోదు గోకుల్ ట్రస్టు ద్వారానే జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ట్రస్ట్ ద్వారా జిల్లాలో నిరుపేద యాదవులకు బాసటగా నిలుస్తూ, యాదవ పేద విద్యార్థులకు పారితోషికం అందజేయబడుతుందని,ఇది వరకే ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోకుల్ ట్రస్ట్ ద్వారా అనేక మంది యాదవుల కు సాయం అందించిన ఘనత అఖిల భారత యాదవ మహాసభకుందని అయన పేర్కొన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా యాదవుల్లో కొందరు తమ రాజకీయ స్వలాభం కోసం జిల్లా యాదవులను తాకట్టు పెట్టె దూరలోచనతో యాదవ సంఘం జిల్లా ఆడహక్ కమిటీ పేరుతో ఇప్పటికే ఊరూర తిరుగుతూ సభ్యత్వ నమోదని ఒక్కొరి వద్ద రూ.200 వసూలు చేస్తున్నట్లు సమాచారముందని, వారి చర్యలు జిల్లాలో పటిష్టంగా ఉన్న యాదవ కులం ఐక్యతను విచ్ఛిన్నం చేసేలా ఉన్నాయని విమర్శించారు .యాదవ కులం మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నం చేసే వారి చర్యలను అఖిల భారత యాదవ మహాసభ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.అలాంటి వారి మాయమాటలు నమ్మి వారి ఊబిలో యాదవ కులస్థులెవరు పడకూడదని, క్షుణ్ణంగా పరిశీలించాలని యాదవులందరిని కోరారు. గత వంద సంవత్సరాలు గా దేశవ్యాప్తంగా యాదవుల అభ్యున్నతికి పాటుపడుతున్న సంఘం అఖిల భారత యాదవ మహాసభ గొడుగు కిందే యాదవుల అభివృద్ధి, చైతన్యం సాధ్యమని ఉద్ఘాటించారు. ఈ కార్య క్రమంలో యాదవ మహాసభ వెల్గటూర్ మండల అధ్యక్షుడు మాచర్ల రాజేందర్ యాదవ్, గౌరవ అధ్యక్షులు నక్క లక్ష్మణ్ యాదవ్, యువత ఆధ్యక్షుడు రాపాక మహేందర్ యాదవ్, జిల్లా కార్య దర్శి ముక్కెర కుమార్ యాదవ్, సంగ కుమార స్వామి,యాగండ్ల గంగయ్య యాదవ్ ,గోపు పోచయ్య యాదవ్ లతో పాటు యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుశాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం : పోలీస్ కమిషనర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**

పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. 62వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐ ఎం ఎ ఫంక్షన్ హాలులో ఈ రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హాజరయ్యారు. ముందుగా ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారిజి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవి విరమణ చెందుతున్న 09 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్స్కు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 06 గురికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సీఐలు సంజీవ్ కుమార్,కరుణాకర్,రమేష్, శివప్రసాద్, సురేష్,టి. కరుణాకర్, ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు హెూమ్ గార్డ్స్ ఇంచార్జి ఆర్ఐ నరసింహారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఆపరేషన్స్ ఆర్ఐ రవి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను కాల్చిచంపిన విద్యార్థి



భోపాల్: ఇష్టారీతిన, మొండిగా ప్రవర్తిస్తున్న విద్యార్థిని మందలించిన ప్రిన్సిపాల్ దారుణ హత్యకు గురయ్యారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఉన్న ధమోరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ దారుణం జరిగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం, పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థి (17) ప్రవర్తన సరిగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ ఎస్‌కే సక్సేనా (55) గతంలో మందలించారు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆ విద్యార్థి శుక్రవారం పాఠశాలకు గైర్హాజరయ్యాడు. కానీ ప్రిన్సిపాల్ కదలికలను గమనిస్తూ, ఆ పాఠశాల వద్ద దేశవాళీ తుపాకీతో ఆయన తలపై కాల్పులు జరిపాడు. ఆయన అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలు కోల్పోయారు. ఆయన స్కూటర్‌పైనే నిందితుడు పారిపోయాడు. ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో ఆ మైనర్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి...!

### సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి....

### బందు విజయవంతం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 06**

మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని సిఐటియు పట్టణ కన్ను ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ ల వద్ద ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటోలు కిరాయిలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతూ ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చింది గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ ఆ హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. అంతేకాకుండా ఆటో కార్మికులకు ఎన్నో ఏళ్లుగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్ని సంఘాలు ,జేఏసీ,గా ఆందోళన పోరాటాలు చేసిన ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ వెల్ఫేర్ బోర్డు హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం లేదని అన్నారు. నెలలో 30 రోజులు ఆటో నడిపిన కనీసం ఇన్సూరెన్స్ బ్రేక్ చేయించుకోవడానికి కూడా సరిపోయే కిరాయిలు రావడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికుల బాధలను సమస్యలను అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలు కూడా అర్థం చేసుకొని ఈ బందుకు సహకరించాలని నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు, సంతోష్, లక్ష్మణ్ ,రామకృష్ణ పాల్గొన్నారు.



# రైతులకు రుణ పరిమితి పెంపు



### రుణ గ్రహీతలకు మళ్లీ నిరాశనే..
### తగ్గనును జిడిపి
### పెరగనున్న ద్రవ్యోల్బణం
### మూల్ ఎకౌంట్స్‌పై దృష్టి
### ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాల వెల్లడి

ముంబయి : అధిక వడ్డీ రేట్లతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణ గ్రహీతలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోమారు నిరాశనే మిగిల్చింది. మరోవైపు రైతులకు రుణ పరిమితిని పెంచి.. వ్యవసాయ రంగానికి కొంత ఉపశమనం కలిగించింది. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షా (ఎంపిసి) భేటీ నిర్ణయాలను శుక్రవారం ఆర్‌బిఐ గవరుర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. చిను, సనుకారు రైతులకు తనఖా రహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.1.6 లక్షలుగా ఉంది. పెంచిన రుణ పరిమితిని రైతులు ఎలాంటి తనఖా లేకుండా బ్యాంక్‌ల నుంచి పొందవచ్చన్నారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రుణ పరిమితిని పెంచామని శక్తికాంత తెలిపారు. ఇంతక్రితం 2019లో ఈ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది.కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా కొనసాగించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. అయితే బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించాలని భావించినట్లు శక్తికాంత తెలిపారు. ఇందుకోసం నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామన్నారు. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ నిర్ణయంతో బ్యాంకింగ్‌లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఖాతాదారుల డిపాజిట్లలో కొంత సొమ్మును ఆర్‌బిఐ వద్ద జమ చేయడమే సిఆర్ఆర్. దీంతో డిపాజిట్‌దారుల సొమ్ముకు రక్షణ కల్పించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం. అదే విధంగా ఇకపై చిను బ్యాంకులు కూడా యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్‌ను ఆఫర్ చేసేందుకు అనుమతి కల్పించినట్లు శక్తికాంత తెలిపారు.

**వృద్ధి 6.6 శాతమే..**

వరుసగా 11వ సారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు శక్తికాంత వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి ఈ వడ్డీ రేటు మారలేదు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొనిఈసారి కూడా మార్పులు చేయొద్దనినిర్ణయించామన్నారు. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు 6.6శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. గత సమీక్షాలో ఈ అంచనా 7.2 శాతంగా ఉంది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాల కంటే భారీగా తగ్గి 5.4 శాతంగా నమోదయ్యింది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 202425కుగాను జిడిపి అంచనాలకు భారీగా కోత పెట్టింది. ఇంతక్రితం 202324లో ఏకంగా 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందనిస్పష్టమవుతోంది. 202425లో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బిఐ పెంచింది. గతంలో దీన్ని 4.5శాతంగా పేర్కొనగా.. తాజాగా 4.8శాతానికి పెరగొచ్చనివిశ్లేషించింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చిందనిశక్తికాంత తెలిపారు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయన్నారు. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్‌ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నామన్నారు.

**ఆ సైబర్ ఖాతాల పనిపట్టాలి**

అన్యాయంగా అమాయకుల సొమ్మును కొల్లగొడుతోను సైబర్ నేరగాళ్ల పనిపట్టాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) భావించింది. అక్రమంగా కొట్టేసిన సొమ్మును నకిలీ ఖాతాలకు మళ్లించి ఆపై అవసరాలకువాడుకుంటును 'మ్యూల్ ఎకౌంట్స్' పనిపట్టాలని బ్యాంక్‌లకు ఆర్‌బిఐ సూచించింది. మ్యూల్ హంట్ పేరుతో ఆ ఖాతాలను ఏరిపారేయలని ఆర్‌బిఐ గవరుర్ శక్తికాంత దాస్ అన్నారు. సైబర్ నేరగాళ్లు దోచుకును సొమ్మును దాచుకోవడానికి మ్యూల్ ఖాతాలను వినియోగిస్తున్నారన్నారు. మ్యూల్ ఖాతాలు సహా వివిధ ఆర్థిక మోసాలను అరికట్టడానికి 'జీరో ఫైనాన్షియల్ ఫ్రాడ్స్' పేరిట ఆర్‌బిఐ హ్యాకథాన్ నిర్వహిస్తోందన్నారు. దీంతో పాటు ఎఐ, మెషిన్ లెర్నింగ్‌తో పనిచేసే మ్యూల్ హంటర్ ఎఐ మోడల్‌ను ఆవిష్కరించామన్నారు. తమ రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తోందని శక్తికాంత తెలిపారు. ఇది మ్యూల్ ఖాతాలను సమర్థంగా గుర్తించగలదన్నారు. రెండు పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్షల్లో సత్ఫలితాలు వచ్చాయన్నారు. మ్యూల్ ఖాతాలకుచెక్ పెట్టేందుకుమిగిలిన భ్యాంకులు కూడా ఇన్నోవేషన్ హబ్‌తో జట్టు కట్టాలన్నారు. బ్యాంకులు కూడా సైబర్ సెక్యూరిటీనిమెరుగుపరచడంతో పాటు సైబర్ మోసాల నివారణ, లావాదేవీలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

**మార్కెట్లకు రుచించలే..**

ఆర్‌బిఐ నిర్ణయాలు స్టాక్ మార్కెట్లు, ఇన్వెస్టర్లకు రుచించలేదు. దీంతో వరుసగా ఐదు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు శుక్రవారం బ్రేక్ పడింది. వృద్ధి రేటు తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల యథాతథం ప్రకటనలతో అమ్మకాలు చోటు చేసుకున్నాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు57 పాయింట్ల నష్టంతో 81,709కు జారింది. నిఫ్టీ 36 పాయింట్ల నష్టంతో 24,673 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్అండ్‌టి, ఐటిసి షేర్లు అధికంగా లాభపడగా.. అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ సూచీలు అధిక నష్టాలను చవి చూశాయి.



## సూచీల వరుస ర్యాలీకి బ్రేక్
### మార్కెట్లకు రుచించని ఆర్బీఐ నిర్ణయం

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ వృద్ధిరేటు అంచనాను తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ ప్రకటించడంతో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా ఐదు రోజులపాటు లాభాల్లో కదలాడిన సూచీలు చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. 400 పాయింట్ల శ్రేణిలో కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 56.74 పాయింట్ల నష్టంతో 81,709.12 వద్ద ముగిసింది. గత ఐదు సెషన్లలో సూచీ 2,722.12 పాయింట్లు లేదా 3.44 శాతం లాభపడిన విషయం తెలిసిందే. మరో సూచీ నిఫ్టీ 30.60 పాయింట్లు కోల్పోయి 24,677.80 వద్ద స్థిరపడింది. సెంట్రల్ బ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ నగదు నిల్వల నిష్పత్తిని తగ్గించడంతో మార్కెట్లోకి మరిన్ని నిధులు చొప్పించనున్నది. తీవ్ర ఊగిసలాటలో కొనసాగిన షేర్లు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి.



## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!

న్యూఢిల్లీ: బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..!

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.




## 11న ఐపిఒకు సాయి లైఫ్ సైన్సెస్

హైదరాబాద్ : సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ డిసెంబర్ 11న ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నట్లు ప్రకటించింది. ఈ ఇష్యూలో రూ.1 ముఖ విలు కలిగిన ఈక్విటీ షేర్ ధరల శ్రేణీని రూ.522-549గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం డిసెంబర్ 10న ఇష్యూ తెరిచి ఉటుందని పేర్కొంది. కనీసం 27 ఈక్విటీ షేర్లు బిడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ఇష్యూ కింద రూ.950 కోట్ల వరకు నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ తెలిపింది. ఇందులో రూ.720 కోట్లను అప్పులు చెల్లించడానికి.. మిగితా మొత్తం కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు వెల్లడించింది.


## మారుతి కార్ల ధరలు మరింత పైకి
### 4 శాతం వరకు
### పెంచబోతున్న సంస్థ

న్యూఢిల్లీ : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

**మహీంద్రా, ఎంజీ కూడా..**

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.



## ఇన్వెస్టర్లకు నచ్చని ఆర్బీఐ డిసిషన్..
### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లకు ఆర్బీఐ నిర్ణయం నచ్చలేదు. ఫలితంగా శుక్రవారం ఐదు సెషన్ల లాభాలకు బ్రేక్ పడింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో కీలక వడ్డీరేటు 6.5 శాతం యధాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నది. కానీ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 7.2 నుంచి 6.5 శాతానికి కుదించేసింది. నెమ్మదించిన ఆర్థిక వృద్ధి రేటును పరుగులెత్తించేందుకు బ్యాంకులకు అవసరమైన నిధుల లభ్యత కోసం క్యాష్ రిజర్వ్ రేషియో (సీఆర్ఆర్)లో కోత విధించింది.బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 56.74 పాయింట్లు (0.07 శాతం) నష్టపోయి 81,709.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 81.925.91 పాయింట్ల నుంచి 81,506.19 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ-50 30.60 పాయింట్ల పతనంతో 24,677.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 24,751.05 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి, 24,620.50 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది.ఎన్ఎస్ఈ-50లో 32 స్టాక్స్ నష్టాలతోనే ముగిశాయి. అదానీ పోర్ట్స్, సిప్లా, భారతీ ఎయిర్ టెల్, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఇండస్ఇండ్ బ్యాంక్ స్టాక్స్ 1.51 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, బీపీసీఎల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సహా 18 స్టాక్స్ 3.21 శాతం వరకూ లాభ పడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్-100 0.45 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 0.82 శాతం లాభాలతో ముగిశాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంకు, కన్జూమర్ డ్యూరబుల్స్, ఓఎంసీ, హెల్త్ కేర్, ఫైనాన్సియల్స్ లాభాలతో ముగిస్తే, మిగతా ఇండెక్సులు పతనం అయ్యాయి. జనవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెంచుతున్నట్లు మారుతి సుజుకి, హ్యుండాయ్ మోటార్ ఇండియా ప్రకటించడంతో ఆటో స్టాక్స్ పుంజుకున్నాయి.బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, ఎల్ అండ్ టీ, ఐటీసీ ప్రధానంగా లాభ పడ్డాయి. అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్ టెల్, ఏషియన్ పెయింట్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్ పతనం అయ్యాయి. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ రూ.84.69 లకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ 71.62 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2660 డాలర్లు పలికాయి.



## దెబ్బతీసిన స్టార్క్.. ఇండియా 180 ఆలౌట్

అడిలైడ్: ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ ఇరగదీశాడు. భారత్‌తో అడిలైడ్‌లో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అయితే స్టార్క్ 48 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఇవాళ ఫస్ట్ బాల్ నుంచే స్టార్క్ టాప్ గేర్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన తొలి బంతికే జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపించాడు. స్టార్క్ స్వింగ్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు.



## డిసెంబర్ 22న నా పెళ్లి : స్టార్ షట్లర్

భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. ఈ నేపథ్యంలో తన పెళ్లి గురించి స్టార్ షట్లర్ తొలిసారి స్పందించారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న సింధును విలేకరులు పెళ్లి గురించి ప్రశ్నించారు. ఇందుకు ఆమె స్పందిస్తూ.. 'అవును, ఈనెల 22న నేను పెళ్లి చేసుకోబోతున్నాను' అంటూ సమాధానమిచ్చారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ రెండు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి.

# నేటి నుంచి సీఎం కప్ టోర్నీ



గ్రామీణ క్రీడా రంగాన్ని పటిష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కప్ టోర్నీకి రంగం సిద్ధమైంది. శనివారం నుంచి గ్రామ స్థాయి పోటీలతో సీఎం కప్ పోటీలకు తెరలేవనుంది. మొత్తంగా 36 క్రీడాంశాలతో నాలుగు దశల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీలను నిర్వహిస్తారు. రెండు రోజుల్లో దాదాపు 12వేల గ్రామాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, యోగాతో పాటు స్థానిక ఆటకు ప్రాధాన్యమివ్వనున్నారు. సీఎం కప్‌లో పోటీపడేందుకు శుక్రవారం సాయంత్రం వరకు లక్ష మంది ప్లేయర్లు ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారని సాట్స్ తెలిపింది.

## బ్రూక్ సెంచరీ ... ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 280

న్యూజిలాండ్‌తో రెండో టెస్టులో ఇంగ్లండ్ యువ బ్యాటర్ హారీ బ్రూక్(91 బంతుల్లో 123, 11ఫోర్లు, 5సిక్సర్లు) మెరుపు సెంచరీతో సత్తాచాటాడు. శుక్రవారం మొదలైన రెండో టెస్టులో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ టీమ్ తొలి ఇన్నింగ్స్‌లో 280 స్కోరుకు ఆలౌటైంది. ఓపెనర్లు బెన్ డకెట్(0), జాక్ క్రాలీ(17), బెతెల్(16), రూట్(3) తీవ్రంగా నిరాశపరిచారు. అయితే బ్రూక్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఒలీ పోప్(66)తో కలిసి ఐదో వికెట్‌కు 174 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన బ్రూక్.. జట్టును ఒడ్డు న పడేశాడు. స్మిత్‌కు నాలుగు, ఒరూర్కి మూడేసి వికెట్లు పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ మొదటి రోజు ఆట ముగిసే సరికి 86-5తో కష్టాల్లో పడింది. విలియమ్సన్ (37) తప్పా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. కార్స్‌కు రెండు వికెట్లు దక్కాయి.



## అన్మోల్ సంచలనం గువాహటి మాస్టర్స్ టోర్నీ



గువాహటి మాస్టర్స్ సూపర్-100 బ్యాడ్మింటన్ టెర్నీలో భారత యువ షట్లర్ అన్మోల్ ఖర్బ్ సంచలనం సృష్టించింది. టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ లలిన్రాత్ చైవాన్‌కు దిమ్మతిరిగే షాక్ ఇస్తూ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో అన్మోల్ 21-13, 22-24, 22-20తో లలిన్రాత్(థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. మరో పోరులో మాన్సిసింగ్ 20-22, 18-21తో యటవీన్ కాటెక్లింగ్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమిపాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ సతీశ్‌కుమార్ 21-19, 21-13తో సరన్ జంప్రి(థాయ్‌లాండ్)పై గెలిచి సెమీస్‌లోకి వెళ్లాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఐదోసీడ్ ధ్రువ్ కపిల-తనీషా క్యాస్ట్రో 21-16, 21-14తో సాత్విక్‌రెడ్డి-వైష్ణవి జోడీపై గెలిచింది. మహిళల డబుల్స్‌లో టాప్‌సీడ్ జోడీ అశ్విని పొనప్ప, తనీశ 21-18, 21-13తో ఐదోసీడ్ హువాంగ్ కెజిన్, టాంగ్ రుయిజిపై గెలిచి సెమీస్‌లోకి ప్రవేశించారు.

## ఫైనల్లో యువ భారత్ సెమీస్‌లో 7 వికెట్ల తేడాతో లంకపై ఘన విజయం

అండర్-19 ఆసియా కప్‌లో యువ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో 7 వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించి ఫైనల్లోకి ప్రవేశించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన లంక 46.2 ఓవర్లలో 173 పరుగులకే కుప్పకూలింది. లక్విన్ అభయసింఘే(69), షారుజన్ షణ్ముగనాథన్(42) మినహా అందరూ బ్యాటర్లు నిరాశపరిచారు. ఇన్నింగ్స్‌లో ఏడుగురు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యారు. భారత బౌలర్లలో చేతన్‌శర్మ మూడు వికెట్లతో రాణించగా, కిరణ్ చోర్మలే, ఆయుశ్ మాత్రె రెండు వికెట్లతో లంకను నిలువరించారు.



## అన్నయ్య కోసం రంగంలోకి అనుష్క శెట్టి.. ఇన్ స్టాలో ఎమోషనల్ పోస్ట్..

అనుష్క ప్రస్తుతం బెంగళూరులోనే తన కుటుంబ సభ్యులతో ఉంటున్నట్లు సమాచారం. అయితే తన సోదరుడు గుణరంజన్ శెట్టి కోసం అనుష్క ప్రమోషన్లు చేస్తుంది. అనుష్క సోదరుడు కర్ణాటక రెజిలింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఉన్నాడు.. బెల్లిపాడి గుణరంజన్ శెట్టి రెండు రోజులపాటు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నాడు. కర్ణాటక రెజ్లింగ్ అసోసియేషన్ తరపున ఈ పోటీలు జరగనున్నాయి. ఈరోజు నుండి రెండు రోజులపాటు కోరమంగళ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలో పాల్గొనాలనుకునేవారు ఉచితంగా ఇందులో పార్టిసిపేట్ చేయవచ్చు. తన సోదరుడు నిర్వహిస్తున్న ఈ భారీ ఈవెంట్ కు అనుష్క తనదైన రీతిలో సపోర్ట్ చేస్తుంది. ఇన్?స్టాగ్రామ్ వేదికగా తన సోదరుడు గుణరంజన్ కు మద్దతు ప్రకటిస్తూ కుస్తీ పోటీలో పాల్గొనేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. తాను కన్న కలలను నెరవేర్చుకున్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని సోదరుడిని ఉద్దేశించి అనుష్క పోస్ట్ పెట్టారు. ఎన్నో సవాళ్లను ఎదిరించి విజయం సాధించినప్పుడు కలిగే సంతోషం మాటల్లో చెప్పలేనిదని అనుష్క శెట్టి ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు.

## ఆల్ఫా లేడీ.. ఆలియా ప్లానింగ్ మామూలుగా లేదుగా.!

ఆలియా కంప్లీట్‌గా సింగిల్ జోనర్‌కి ఫిక్సయ్యారా? అని ఈ మధ్య చాలా వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే అందులో ఏమాత్రం నిజం లేదని ఇప్పుడు ఆమె సెలక్షన్ చెప్పకనే చెప్పేస్తోంది. రీసెంట్‌గా జిగ్రాతో ప్రూవ్ చేసుకున్న ఆలియా... నెక్ట్స్ చేస్తున్న సినిమాల కహానీ ఏంటి.? లైఫ్‌ని పక్కాగా ఎలా ప్లాన్ చేసుకోవాలో యంగ్ ఏజ్‌లోనే అర్థం చేసుకున్న హీరోయిన్ ఆలియా. నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకుని, పండంటి బిడ్డకు జన్మనిచ్చి, తనకు ఎంతో ఇష్టమైన యాక్టింగ్‌లో కెరీర్‌ని కంటిన్యూ చేస్తున్నారు ఈ బ్యూటీ. రీసెంట్‌గా యాక్షన్ సినిమాలకు షిఫ్ట్ అయ్యారు ఆలియా.





## శ్రీశైలం మల్లన్న సేవలో నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా నూతన జంట శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు.



## భయంతో థియేటర్ బయటికి పరుగులు తీసిన ప్రేక్షకులు.. ముంబైలో ఆగిపోయిన 'పుష్ప-2' షో

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో నడుస్తుంది. ఇక నార్త్ సౌత్ అని తేడ లేకుండా అన్ని థియేటర్లలో హౌజ్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ముంబై బాంద్రాలోని గెలాక్సీ థియేటర్ లో పెప్పర్ స్ప్రే కలకలం రేపింది. సినిమా సెకండ్ ఆఫ్‌కి ముందు.. గుర్తు తెలియని వ్యక్తి థియేటర్లో పెప్పర్ స్ప్రే చేశాడు. దీంతో అక్కడ ఉన్న ప్రేక్షకులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతూ.. కొంతమంది దగ్గుతూ భయంతో థియేటర్ బయటికి పరుగులు తీశారు. దీంతో థియేటర్ యాజమాన్యం పెప్పర్ స్ప్రే ఘాటును తొలగించే ప్రయత్నం చేయడంతో పాటు 30 నిమిషాల వరకు సినిమా ప్రదర్శనను నిలిపివేసింది. అనంతరం మళ్లీ ప్రదర్శించింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020